# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం, విజయవాడ.

**పత్రికా ప్రకటన** **తేదీ. 04.08.2025.**

## చీటింగ్ కేసులో నిందితునికి మూడు సంవత్సరాల జైలుశిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా, పోలీసు కమిషనరేట్ పరిధిలోని భవానిపురం పోలీసు స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెం: **396/2014** u/s 420 IPC కేసులో నిందితుడైన విజయవాడ భవానీపురం ఓల్డ్ ఎం.ఐ.జి.కాలని ఎరియాకు చెందిన షేక్ మహబూబ్ సుభాని (54 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.**04-08-2025** వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ శ్రీమతి బి. రాధా రాణి గారు నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఫిర్యాది మహబూబ్ నగర్ జిల్లా,, బొల్లారం గ్రామంలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది కంచికచెర్ల ఒక కళాశాల లో చదువుతున్న సమయంలో వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్స్ కు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో కోచింగ్ తీసుకుంటున్నట్లు, ఈ క్రమంలో విజయవాడ భవానీపురం ఓల్డ్ ఎం.ఐ.జి.కాలని ఎరియాకు చెందిన షేక్ మహబూబ్ సుభాని అనే వ్యక్తి పరిచయమై అతను ఆర్మీ జాబ్ చేస్తున్నానని, నీకు జాబ్ ఇప్పిస్తాను అని చెప్పి కానీ కొంచెం డబ్బులు ఖర్చు అవుతాయి అని చెప్పడంతో ఫిర్యాది సరేనని **29.11.2013** వ తేదీ నుండి పలు దఫాలుగా రూ.3.25 లక్షల రూపాయల డబ్బులు ఇచ్చినట్లు, జాబ్ వస్తుంది అని చెప్పి ఎప్పటికీ రాకపోవడంతో ఫిర్యాది విజయవాడ వచ్చి సుభానిని అడుగగా కొంత సమయం పెట్టి నీ డబ్బులు నీకు ఇస్తాను అని చెప్పినట్లు, చెప్పిన సమయానికి వెళ్ళి అడిగితే డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించినట్లు భవానీపురం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా క్రైమ్ నెం: **396/2014** u/s 420 IPCగా కేసు నమోదు చేసి ధర్యాప్తును ప్రారంభిండమైనది. దర్యాప్తులో భాగంగా ఎస్. ఐ. గారికి రాబడిన సమాచారం మేరకు ది.**13-06-2017** వ తేదిన షేక్ మహబూబ్ సుభాని ను అరెస్టు చేసి, కోర్టు లో ప్రవేశపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడైన విజయవాడ భవానీపురం ఓల్డ్ ఎం.ఐ.జి.కాలని ఎరియాకు చెందిన షేక్ మహబూబ్ సుభాని (54 సం.రాలు) పై నేరం ఋజువైనందున ది.**04-08-2025** వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ శ్రీమతి బి. రాధా రాణి గారు నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. అదే విధంగా ముద్దాయి మూడు నెలల కాలంలో బాధితునికి నష్టపరిహారం క్రింద రూ.2.17,000/- చెల్లించాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వై. శివ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు గారు, ప్రస్తుత భవానీపురం ఇన్స్పెక్టర్ శ్రీ ఉమా మహేశ్వర రావు గారు, మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 04 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★